486) సాళంగనాట/భైరవి

ప॥ దేవతలు గెలువరో తెగి దైత్యులు పారరో। భావించ నింతటిలో భూభారమెల్ల నణగె॥

చ॥ నేడు గృష్ణుడు జనించె శ్రీజయంతి। నేడే రేపల్లెలోన నెలవైనాడు।
వేడుక యశోదకు బిడ్డడైనా డిదె నేడే। పోడిమి జాతకర్మ మొప్పుగ నాయ నేడు॥

చ॥ ఇప్పుడిదె గోవుల నిచ్చెను పుత్రోత్సవము। ఇప్పుడు తొట్టెల నిడి రింతులెల్లాను।
చెప్పరాని లలీల సేయగలదెల్లా జేసి। కొప్పెను విష్ణుమాయలు గక్కన నేడిపుడు॥

చ॥ ఇదివో వసుదేవునిఇంటిచెరలెల్ల బాసె। ఇదివో దేవకితప మిట్టే ఫలించె।
చెదరక తా నిలిచె శ్రీవేంకటాద్రిపై నిదె। యెద నలమేలుమంగ యెక్కివున్న దిదివో॥